క్లుప్తంగా

యాదవ గర్జన పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న యాదవ సంఘం నాయకులు

భువనగిరి : వచ్చే నెల 8న హైదరాబాద్‌లో నిర్వహించనున్న యాదవ గర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ గర్జనకు యాదవులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు, చెల్లి చంద్రశేఖర్, వంశీ మోహన్, యాదమల్లయ్య, నరాల వెంకటస్వామి యాదవ్, అవిశెట్టి రమేష్, వీరేశం, రాసాల మల్లేశం, శ్రీశైలం పాల్గొన్నారు.

దీక్షకు కాంగ్రెస్ నాయకుల మద్దతు



దీక్షకు మద్దతు తెలుపుతున్న నాయకులు

బీబీనగర్ : మండలంలోని రాఘవాపురం గ్రామపరిధిలో గల తిరుమల ట్రేడింగ్ పరిశ్రమను తరలించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు పరిశ్రమ వద్ద చేపట్టిన దీక్షకు శుక్ర వారం కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా మండల నాయకుడు పోట్ల్యోళ్ల శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు హాని కలిగించే పరిశ్రమలను దూరంగా తరలించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వప్నకృష్ణ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఉద్యోగ సంఘం నాయకులు

భువనగిరిటౌన్ : ఈ నెల 25న నల్లగొండలోని టీఎన్‌జీఓ భవనంలో నిర్వహించనున్న సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల జిల్లా అధ్యక్షుడు సీహెచ్ జగన్‌మోహన్‌ప్రసాద్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సదస్సుకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానంలో నియామకమైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. నగదు రహిత హెల్త్ కార్డులను జారీ చేసి ఆరోగ్యబీమా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి నెల మొదటి తారీఖున ప్రభుత్వ ఉద్యోగులందరికీ జీతాలు చెల్లించాలన్నారు.
ఈ కార్యాక్రమంలో టీఎన్‌జీఓ సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ ఖదీర్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భగత్, కె.శ్రీకాంత్, గురునాథ్, సైఫుద్దీన్, ఆసిఫ్, నవీన్, రాధాకృష్ణ, జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

వలిగొండ : మండలంలోని ఏదుళ్లగూడెం గ్రామానికి చెందిన వెంకులు ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో అతడి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.34,500 చెక్కును జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పగిడిమర్రి వీరేశం, మోడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణానికి చెందిన కైరంకొండ ప్రశాంత్‌కు రూ.35వేలు, పంబాల నర్సింహకు రూ.60వేలు, సత్యనారాయణకు రూ.60వేల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, రైతు బంధు జిల్లా డైరెక్టర్ మిట్ట వెంకటయ్య, సత్యనారాయణ, నర్సింహ, ఎండీ యాకూబ్, రాజు, రజినికాంత్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని పదో వార్డుకు చెందిన చేరాల పద్మ ఇటీవల మృతి చెందింది. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును శుక్రవారం మృతురాలి భర్త నర్సింహకు బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సార బాలయ్యగౌడ్, సీత వెంకటేశం, మల్లేశ్, సీత శ్రవన్, అంకం యాదగిరి, చేరాల చిన్న నర్సింహ, తంగెళ్ల దశరథ పాల్గొన్నారు.

బీమా చెక్కు..

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన కర్నాటి యాదయ్య ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి గాయపడ్డాడు. బాధితుడికి కల్లుగీత కార్పొరేషన్ నుంచి మంజూరైన రూ.15 వేల చెక్కును శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల వెంకటేష్, సుర్వి యాదయ్య, సర్పంచ్ సామల భాస్కర్, దొంతగోని అమరేందర్, కర్నాటి కిరణ్, దొంతగోని శంకరయ్య, గజం హనుమంతు, గజం శ్రవణ్, పిట్ట పెంటయ్య, వికాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెరువులకు జలకళ

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం
- ఉప్పొంగి ప్రవహించిన మూసీ, బిక్కేరువాగు
- అలుగు పోస్తున్న చెరువులు, కుంటలు

భువనగిరి : జిల్లా వ్యాప్తంగా మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా ముసురువాన కురుస్తుంది. దీంతో చెరువులు, కుంటల్లోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది. మూసీ ఉప్పొంగి ప్రవహిస్తుంది. అక్కడక్కడా పంట పొలాలు నీట మునిగాయి. పట్టణాలు, పల్లెల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జనం ఇండ్లకే పరిమితమయ్యారు. భువనగిరి మండలంలోని రాయగిరి చెరువు, వడపర్తి గ్రామం వద్ద కత్వ నిండి అలుగు పోస్తోంది.

మోటకొండూర్: మండలంలోని బిక్కేరు, ఆలేరు పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మోటకొండూర్ ఊరచెరువు, చాడ, చందేపల్లి చెరువులు నిండుకుండను తలపిస్తున్నాయి. అమ్మనబోలు–గొలనుకొండ మధ్యలో వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వర్షం కారణంగా మౌలాల్ దర్గ కూలింది.

అడ్డగూడూరు : గత రెండు రోజులనుంచి కురిసిన ఎడతెరిపి లేని వర్షానిక శుక్రవారం మండలంలోని బిక్కరు, మూసీ వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పత్తి చేన్లలో నీరు నిలిచాయి.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా శుక్రవారం కురిసిన వర్షానికి పలు గ్రామాల్లోని చెరువులు నిండి అలుగుపోస్తున్నాయి. మండలంలోని జూలూరు–రుద్రవెల్లి గ్రామాల మధ్య ఉన్న లోలెవల్ బ్రిడ్జి



భువనగిరి : అలుగు పోస్తున్న రాయగిరి చెరువు

పైనుంచి వరద ప్రవహించడంతో ఈ మార్గంలో రాకపోకలను నిలిపివేశారు. ముక్తాపూర్, రేవనపల్లి చెరువులు నిండి అలుగుపోస్తున్నాయి. పట్టణ కేంద్రంలోని గోరుకంటి రమేశ్‌కు చెందిన పెంకుటిల్లు పాక్షికంగా ధ్వంసమైంది. మండలంలో 35.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయ్యిందని అధికారులు తెలిపారు.

బొమ్మలరామారం : మండలంలోని బండకాడిపల్లి మునీరాబాద్ గ్రామాల మధ్య, హాజీపూర్, మాచన్‌పల్లి మధ్యన గల షామీర్‌పేట వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో ఈ నాలుగు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

ఆత్మకూరు(ఎం): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురుతో మండల పరిధిలోని బిక్కేరు వాగు శుక్రవారం ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఎం. జయమ్మ,



భూదాన్‌పోచంపల్లి : అలుగు పోస్తున్న ముక్తాపూర్ చెరువు



మోటకొండూర్: జలకళను సంతరించుకున్న ఊరచెరువు

ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి తెలిపారు.

తుర్కపల్లి: మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలోని పోచమ్మ చెరువుకు శుక్రవారం బుంగ పడింది. సర్పంచ్ పూలపల్లి జ్యోతి కట్టకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.



అడ్డగూడూరు : పత్తి చేనులో నిలిచిన వర్షపు నీరు



బొమ్మలరామారం : హాజీపూర్ సమీపంలో ప్రవహిస్తున్న షామీర్‌పేట వాగు



ఆత్మకూరు(ఎం): ఉధృతంగా ప్రవహిస్తున్న బిక్కేరు వాగు

రైతాంగానికి సాగునీరందిస్తాం : ఎమ్మెల్యే

రామన్నపేట : ధర్మారెడ్డిపల్లి కాలువ ద్వారా రైతులకు సాగునీరందిస్తామని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని సిరిపురం శివారులో ధర్మారెడ్డిపల్లి కాలువను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్ వైఫల్యంతోనే కాలువ పనుల్లో జాప్యం జరిగిందన్నారు. గత కాంట్రాక్టర్ చేసిన 9.5కి.మీ సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కొత్త టెండర్లు పిలువడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని వారం పదిరోజుల్లో కొత్త టెండర్ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. ఆయనవెంట మాజీ ఎంపీపీ నీల దయాకర్, సర్పంచ్‌లు అప్పం లక్ష్మీనర్సు, పిట్ట క్రిష్ణారెడ్డి, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, కన్నెబోయిన బలరాం, పోచబోయిన మల్లేశం, రామిని రమేష్, బందెల రాములు, బండ



సిరిపురం శివారులో ధర్మారెడ్డిపల్లి కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

శ్రీనివాస్‌రెడ్డి, బద్దుల రమేష్, పున్న వెంకటేశం, పోతరాజు సాయి, డి.శ్రవన్‌కుమార్‌రెడ్డి, బొడ్డు అల్లయ్య, పోలెపాక క్రిష్ణ, జాడ సంతోష్, మీర్జా ఇనాయతుల్లాబేగ్, ఆముద లక్ష్మన్, కూనూరు రమేష్, అమరేందర్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థుల సమస్యలపై ఉద్యమిస్తాం

మోత్కూరు : ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లోని విద్యార్థుల సమస్యలపై ఎన్‌ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆ సంఘాల జిల్లా నాయకులు మందుల సురేష్, ఎన్‌ఎస్‌యూఐ మండల నాయకుడు పల్లపు లేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీసీ, ఎస్సీ బాలుర సంక్షేమ వసతి గృహాలను సందర్శించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బీసీ బాలుర వసతిగృహంలో కిటికీలు, ప్యాన్లు లేక దోమలతో ఇబ్బందులు పడుతున్నామని, అరకొర నోట్‌బుక్స్ అందజేశారని విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్‌చరణ్, కిరణ్, అభి, మధు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



దరఖాస్తులు తీసుకుంటున్న ఎంపీపీ రమేష్

వలిగొండ : డ్రైవింగ్ లైసెన్స్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కుంభం ప్రేమలత శ్రీనివాస్‌రెడ్డి సాంఘిక సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సౌజన్యంతో మండలంలోని డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతకు లైసెన్స్‌లు ఇప్పించేందుకు మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సత్తిరెడ్డి, శ్రీనివాస్, కిష్టయ్య, పల్లెర్ల సుధాకర్, రాజు, వెంకటేష్, సైదులు, బతిని సైదులు, ప్రవీణ్, మల్లేశ్ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వలిగొండ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని సంగం వద్ద మూసీ వంతెనను ఆయన పరిశీలించారు. మూసీ ఉధృతంగా ప్రవహిస్తున్నందున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు పోలీస్ సిబ్బందికి సహకరించాలన్నారు. మండలంలోని దుప్పల్లిలో తుంగనూరి వెంకటమ్మకు చెందిన ఇల్లు పాక్షికంగా కూలిపోయిందని తహశీల్దార్ గణేష్ నాయక్ తెలిపారు. వారివెంట సర్పంచ్ కీసర రాం రెడ్డి, సీఐ మోతీరాం, ఎస్సై ప్రభాకర్, పాల్గొన్నారు.

గుండాల : మండలంలో కురిసిన వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హైమావతి సూచించారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. భారీ వర్షాలకు అతిసారం, జలుబు, దగ్గు, జ్వరం వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు ఆగిపోయే వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో



వలిగొండ : మూసీ వాగును పరిశీలిస్తున్న ఏసీపీ మొగులయ్య

ఉంటారని తెలిపారు. గ్రామాల్లో గుంతలలో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.

అడ్డగూడూరు : ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు ప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ నాగరాజు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రజలు విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలన్నారు. వ్యవసాయ పొలాల్లోని బొరు మోటార్ల వద్దకు రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షం కారణంగా ఇబ్బందులు ఏర్పడితే 08685 29331 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

హైలెవల్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలి



దూదివెంకటాపురం కల్వర్ట్ వద్ద ధర్నా చేస్తున్న బీఎస్పీ నాయకులు

రాజాపేట : మండలంలో ప్రమాదరకరంగా ఉన్న దోసలవాగు, దూదివెంకటాపురం, కాల్వపల్లి వాగుల వద్ద హై లెవల్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఉప్పల జహంగీర్, నాయకులు కొమ్ము ప్రకాష్ అన్నారు. శుక్రవారం దూదివెంకటాపురం కల్వర్టుపై ధర్నా నిర్వహించారు. అనంతరం మాట్లాడారు. గతంలో భారీగా కురిసిన వర్షాలతో వరద ఉధృతికి ఇద్దరు బాలికలు కొట్టుకపోయి మృతి చెందారని, ఈ కల్వర్టులపై నిత్యం వేలాదిమంద్రి ప్రయాణం చేస్తుంటారని వారికి రక్షణలేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మహిళా కన్వీనర్లు సరిత, సంతోష, బాలస్వామి, శ్రీశైలం, సుధాకర్, సోమరుషి, యాదయ్య, సహాని పాల్గొన్నారు.

'దివీస్' సహకారం అభినందనీయం



భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న వైస్ ఎంపీపీ, సర్పంచ్, దివీస్ జీఎం

చౌటుప్పల్ : గ్రామాభివృద్ధికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న సహకారం మరువలేనిదని మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ ముద్దం సుమిత్రసత్తయ్య, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య అన్నారు. దివీస్ పరిశ్రమ సహకారంతో గ్రామంలో రూ.21.69లక్షలతో నూతనంగా నిర్మించనున్న మహిళా మండలి భవన నిర్మాణ పనులకు శుక్రవారం వారు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో దివీస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, దివీస్ ప్రతినిధులు రావిరాల నర్సయ్య, బి.గోపి, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు, ఉన్నారు.

కమిషనర్‌ను కలిసిన మత్స్య సంఘం ప్రతినిధులు

చౌటుప్పల్ : మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం మత్స్యశాఖ కమిషనర్ లచ్చిరాం బూక్యాను హైదరాబాద్‌లోని కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో బోయిని ఝాన్సీ, హరినాథ్, పాశం రవితేజ, యాట రమేష్ ఉన్నారు.

గుర్రాల లక్ష్మయ్యకు నివాళి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పట్టణ నాయకుడు గుర్రాల శ్రీనివాస్ తండ్రి గుర్రాల లక్ష్మయ్య ఇటీవల మృతి చెందాడు. డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, కూర వెంకటేష్, పచ్చర్ల జగన్‌మోహన్, పిట్టల బాలరాజ్, లక్ష్మయ్య కుమారులు గుర్రాల నర్సింహా, జంగయ్య, శ్రీనివాస్, ఎల్లేష్, సంతోష తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనకు కేంద్రమే బాధ్యత వహించాలి

మోత్కూరు : మతోన్మాద ఉన్మాదానికి బలైన మణిపూర్ రాష్ట్రంలోని ఘటనకు కేంద్రమే బాధ్యత వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మణిపూర్ ఘటనపై మహిళలతో కలిసి ఆమె నిరసన వ్యక్తం చేశారు. దేశంలో మోదీ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి ఎక్కడ చూసినా మత ఘర్షణలు, దళితులపై, మైనార్టీలపై దాడులు, మహిళలపై అత్యాచారాలు, వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. కార్యక్రమంలో గుండు లక్ష్మి, సబిత, కళ్యాణి, శారద, సావిత్రి, ఎండీ సహారా, నర్సమ్మ, మమత, నీలమ్మ, శోభ, నవనీత పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : మణిపూర్ రాష్ట్రంలో 80రోజులుగా జరుగుతున్న మారణహోమానికి రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వమే కారణమని వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అతహార్ అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మణిపూర్ ఘటనకు సంబంధించిన అల్లరి మూకలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మోదీపై విరుచుకుపడే కేసీఆర్ మణిపూర్ ఘటనపై ఇంత వరకు స్పందించకపోవడం వెనుక ఉన్న రహస్యం మోదీ,



మోత్కూరు : నిరసన తెలుపుతున్న మహిళలు

కేసీఆర్ దోస్తీ అని ప్రజలకు అర్థం అయ్యిందని, బీజేపీ, బీఆర్‌ఎస్ ఒక్కటే అని అన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ఆలేరురూరల్ : మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి గ్యాంగ్ రేప్ చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ డిమాండ్ చేశారు. శక్రవారం పట్టణంలోని ఇందిరా భవన్ నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశంలోని బీజేపీ హయాంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు. ఆదివాసి మహిళలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట పార్టీ మండల అధ్యక్షురాలు కన్నాయి సుగుణ, గుండు జ్యోతి, కొల్లూరు దీప, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లిఖార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే జన్మదినం వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, రవికుమార్, వెంకటేష్, రమేష్, మజహర్, అవైస్‌చిస్తీ, పాశం శివనంద ఉన్నారు. ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా చైర్మన్ దర్గాయి హరిప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహా, ప్రదీప్, నర్సింహాచారి, రాజు, బాలయ్య, సురేష్ ఉన్నారు.

కొనసాగిన పంచాయతీ కార్మికుల సమ్మె

సాక్షి నెట్ వర్క్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. పలు మండల కేంద్రాల్లో పంచాయతీ కార్మికులు అర్ధన గ్న ప్రదర్శన చేపట్టారు. వంటావార్పు నిర్వహించి తమ నిరసన తెలిపారు. సమ్మెకు పలువురు నాయకులు మద్దతు తెలిపారు.



భూదాన్‌పోచంపల్లి : సమ్మెకు మద్దతు తెలుపుతున్న సీపీఎం నాయకులు



మోత్కూరు : వంటా వార్పు చేస్తున్న కార్మికులు



యాదగిరిగుట్ట రూరల్ : సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

సమస్యలు పరిష్కరించాలి

ఆలేరురూరల్ : మున్సిపాలిటీలో పని చేస్తున్న జౌట్ సోర్సింగ్ ఉద్యోగల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జౌట్ సోర్సింగ్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ చక్రపాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జీఓ 40 ప్రకారం పెంచిన వేతనాలను అందజేయాలన్నారు. పారిశుద్య సిబ్బందికి దుస్తులు, టవల్స్, పాదరక్షాలు, సబ్బులు, కొబ్బరినూనె, బెల్లం, సేఫ్టీ కిట్స్, రేన్ కోట్స్ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అవుట్ సోర్సింగ్ యూనియన్ అధ్యక్షులు పోరెడ్డి ప్రసాద్, ఎలుగల శివ, ప్రధానకార్యదిర్శి, కందుల రమేష్, గందమల్ల వెంకటయ్య, బాలమ్మ, జయమ్మ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో అన్నిరకాల మందులు ఉంచాలి

భూదాన్‌పోచంపల్లి : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్నిరకాల మందులను అందుబాటులో ఉంచాలని ప్రగతిశీల యువజన సంఘం ప్రధానకార్యదర్శి పగడాల శివ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఉన్న వసతులను వైద్యాధికారి యాదగిరిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఇద్దరు స్టాఫ్‌నర్సులు, ల్యాబ్‌ఎ టెక్నీషియన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కేసారం నర్సింహ, సతీష్, సూరిబాబు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని కలిసిన నాయకులు

భువనగిరి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి హైదరాబాద్‌లో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి పాల్గొని కిషన్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మోత్కూరు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకమైన కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని శుక్రవారం జిల్లాకు చెందిన పలువురు బీజేపీ నాయకులు హైదరాబాద్‌లో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ కో కన్వీనర్ మురళీధర్, నాయకులు దయ్యాల కుమార్, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్‌రెడ్డి, తడిసిన మల్లారెడ్డి, మధుసూదన్ యాదవ్, రాదారపు మల్లేషం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తి ఆధునీకరణకు కార్యాచరణ

రామన్నపేట : కల్లుగీత వృత్తి ఆధునీకరణకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు కల్లు గీత కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పల్లె రవికుమార్ తెలిపారు. మండలంలోని నీర్నెముల గ్రామంలో తాటి చెట్టుపై నుంచి పడి మృతిచెందిన సుర్వి లింగస్వామి మృతదేహాన్ని శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి కార్పొరేషన్ నుంచి తక్షణ సాయంగా రూ. 25వేలు, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం పల్లె రవికుమార్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గీతవృత్తిలో ప్రమాదాలను నివారించడానికి తెలంగాణ ప్రభుత్వం సేఫ్టీ మోకులు అందజేసే ఆలోచన చేస్తుందని తెలిపారు. వారివెంట వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి ప్రవీన్‌కుమార్, కేజీకేఎస్, బీఆర్‌ఎస్ నాయకులు కన్నెబోయిన బలరాం, సుర్వి మురళీ, రాయగిరి కిష్టయ్య, మాదెల రాజయ్య, పోచబోయిన మల్లేశం, బొల్లం సతీష్, ఆవుల నరేందర్, రవిందర్, నోముల శంకరయ్య పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ఆలేరురూరల్ : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సభ్యులతో మున్సిపల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చక్రపాణి, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి, బేతిరాములు, సంగు భూపతి, కందుల శ్రీకాంత్, మేనేజర్ శ్రీధర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నిర్మల్ జిల్లా ఇన్‌చార్జ్‌గా రవిచంద్ర

రామన్నపేట : కాంగ్రెస్ నిర్మల్ జిల్లా ఇన్‌చార్జ్‌గా మండలంలోని ఉత్తటూరు గ్రామానికి చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్రను నియమిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మీడియా ఇన్‌చార్జ్ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రవిచంద్ర స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

గౌడ హాస్టల్ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా సిద్దు



నియామక పత్రం అందుకుంటున్న సిద్దు

ఆత్మకూరు(ఎం): హైదరాబాద్‌లోని గౌడ హాస్టల్ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన నోముల సిద్దు గౌడ్ ఎంపిక య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థుల అభ్యున్నతికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.

సంక్షిప్త సమాచారం

మృతుల కుటుంబాలకు పరామర్శ

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామంలో తాటిచెట్టు పైనుంచి పడి మృతి చెందిన సుర్వి లింగస్వామి, ఇంద్రపాలనగరంలో అనారోగ్యంతో మృతిచెందిన ఈరపాక ఈదయ్య మృతదేహాలను మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బత్తుల కృష్ణగౌడ్, జెల్ల వెంకటేష్, గోదాసు పృథ్వీరాజ్, రెహాన్, అక్రం, వెంకటేష్, ప్రసాద్, రమేష్, సుధాకర్ ఉన్నారు.

డ్రెయినేజీ నిర్మించాలని వినతి

ఆలేరురూరల్ : పట్టణంలోని రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ వరకు డ్రెయినేజీ నిర్మించాలని 5వ వార్డు కౌన్సిలర్ సంగు భూపతి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్యకు, కమిషనర్ చక్రపాణికి వినతిపత్రం అందజేశారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

భువనగిరి : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో ఓ గేదె మృతి చెందింది. ఈ సంఘటన మండలంలోని వడాయిగూడెం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వోల్లాల స్వామియాదవ్ తన వ్యవసాయ బావి వద్దకు తన గేదెను మేత కోసం తీసుకెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం వద్ద ఎర్త్ వైరు తగలడంతో విద్యుదాఘాతంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది.

మొక్కల పంపిణీ

గుండాల : మండలంలోని గంగాపురంలో సర్పంచ్ దార సైదులు శుక్రవారం ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంజుల, పంచాయతీ కార్యదర్శి విజయ, ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓకు సన్మానం

భువనగిరి : భువనగిరి ఆర్డీఓగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అమరేందర్‌ను శుక్రవారం బీజేపీ జిల్లా నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వల్దాస్ రాజ్, కాళభైరవ, తుమ్మేటి మహేష్, నాయకులు వలందాస్ గండయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

ఆలేరురూరల్ : కొలనుపాక బ్రిడ్జి నిర్మాణానికి రూ. 4.50 కోట్లు మంజూరుకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చినప్పటికీ కాంగ్రెస్, బీజేపీ నాయకులు కావాలనే అసత్య ఆరోపనలు చేస్తున్నారని కొలనుపాక సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ విమర్శించారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మండలాన్ని ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక పోతున్నారన్నారు. కార్యక్రమంలో జంగస్వామి, అంజయ్య, మల్లేషం, నర్సింహులు, వీరాస్వామి, భానుచందర్, సంపత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీపీఓకు వినతి

భువనగిరి : ఆన్‌లైన్‌లో ఆస్తి మార్పిడి జరిగేలా చర్య తీసుకోవాలని కోరుతూ మండలంలోని అనంతారం ఉప సర్పంచ్ విఠల్ వెంకటేశం శుక్రవారం డీపీవో సునందకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలల నుంచి ఆన్‌లైన్‌లో ఆస్తి మార్పిడి జరగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.